**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల  బుధవారం 4 డిసెంబర్ 2024  పేజీలు : 7 వెల : 5.00


## న్యూయార్క్, టోక్యోతో సమానంగా హైదరాబాద్ ను నడిపిస్తాం: సీఎం రేవంత్ రెడ్డి




**మన వార్త** హైదరాబాద్ లో రెండో అతిపెద్ద ఫ్లైఓవర్ ను ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి. మంగళవారం జూ పార్క్ – ఆరాంఘర్ ఫ్లైఓవర్ ప్రారంభించారు సీఎం.రూ. 636 కోట్లతో నిర్మించిన ఈ ఫ్లైఓవర్ 24 మీటర్ల వెడల్పు, 4.4 కిలోమీటర్ల వెడల్పు ఉంది. ఈ క్రమంలో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ ప్రపంచంతో పోటీ పడుతోందని..న్యూయార్క్, టోక్యో నగరాలతో సమానంగా హైదరాబాద్ ను నడిపిస్తామని అన్నారు. హైదరాబాద్ లో అద్భుతమైన మౌలిక సదుపాయాలను కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు సీఎం రేవంత్. రూ. 7 వేల కోట్లతో హైదరాబాద్ అభివృద్ధికి పాటుపడుతున్న సహచరులకు అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. హైదరాబాద్ కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని అన్నారు. ప్రపంచవ్యాప్త సాంకేతిక అభివృద్ధిలో హైదరాబాదీల పాత్ర ఉ ఒదని.. దేశానికి కంప్యూటర్ ను రాజీవ్ గాంధీ పరిచయం చేశారని అన్నారు సీఎం రేవంత్. ఔటర్ రింగురోడ్డు, ఫార్మా కంపెనీలు కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్ కు వచ్చాయని అన్నారు. నగరంలో పేదల కోసం పీజేఆర్ పోరాడారని అన్నారు. హైదరాబాద్ లో తాగునీటి సమస్యను తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు సీఎం రేవంత్.

## దివ్యాంగులకు గుడ్ న్యూస్

### త్వరలోనే పెన్షన్లు పెంచుతాం : మంత్రి సీతక్క





**మన వార్త** రాష్ట్రంలో ఉన్న 10లక్షల మంది దివ్యాంగుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉ ఒదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. త్వరలోనే దివ్యాంగుల పెన్షన్లు పెంచుతామన్నారు.వారి స్వయం ఉపాధి కోసం స్కూటర్లు ఇస్తామని చెప్పారు. దివ్యాంగులు తమ లోపాలను చూసి బాధ పడొద్దని, మీ ప్రతిభ చూస్తే మీరు సకలాంగులకు తక్కువేమి కాదన్నారు. చిన్న లోపాన్ని చూసుకొని మానసికంగా కుంగిపోవద్దని ఆత్మ న్యూనత అవసరం లేదన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఇవాళ హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీతక్క హాజరై మాట్లాడారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం, ఉపాధి కోసం నిధులు వెచ్చిస్తున్నామని, దివ్యాంగుల సంక్షేమం కోసం రూ. 50కోట్లు కేటాయించిందని ప్రత్యేకంగా జాబ్ పోర్టర్ ను అందుబాటులోకి తీసుకొచ్చి ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు ఇస్తున్నామని గుర్తు చేసారు. వికలాంగుల పింఛన్ ను కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా పెంచడం లేదని, యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లనే మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ దారుణ హత్య

### తాళ్లతో బంధించి చిత్ర హింసలు పెట్టి



**మన వార్త** వరంగల్ పట్టణంలోని రంగంపేటలో దారుణహత్య సంచలనం రేపింది. రాజమోహన్ అనే రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ హత్యకు గురవడం కలకలం సృష్టించింది. కాళ్లు, చేతులను తాళ్లు, గొలుసులతో కట్టేసి..రాజమోహన్‌ను అతికిరాతకంగా హత్య చేశారు దుండగులు. ఆ తర్వాత మృతదేహాన్ని కారు వెనక భాగంలో పెట్టి.. రంగంపేటలోనే పార్క్ చేసి పారిపోవడం వరంగల్ ప్రజల్ని ఉలిక్కి పడేలా చేసింది.ఘటనాస్థలానికి చేరుకున్న వరంగల్ పోలీసులు.. హత్యపై దర్యాప్తు చేస్తున్నారు. ఘటనాస్థలంలో క్లూస్ టీమ్‌తో వివరాలు సేకరించారు. అయితే.. కారును రంగంపేటలో రోడ్డుపక్కన పార్క్ చేసి ఓ వ్యక్తి పారిపోతున్న దృశ్యాలు.. సీసీ ఫుటేజ్‌లో రికార్డ్ అవడంతో అతను ఎవరనే దానిపై పోలీసులు ఫోకస్ పెట్టారు.ఇక.. తెల్లవారుజామున మూడున్నర గంటల సమయంలో మాస్క్ ధరించి ఉన్న ఓ వ్యక్తి.. కారు పార్కింగ్ చేసి దర్జాగా వెళ్ళిపోతున్నట్లు సీసీ ఫుటేజ్‌లో రికార్డ్ అయింది. దాంతో.. రాజమోహన్ హత్యలో అతనొక్కడే ఉన్నాడా.. లేక.. ఇంకెవరి పాత్ర అయినా ఉందా అనే కోణంలోనూ విచారిస్తున్నారు వరంగల్ పోలీసులు. రాజమోహన్ ఒంటిపై ఉండే బంగారం కోసం ఏమైనా హత్య చేశారా అనే దానిపై ఎంక్వైరీ చేస్తున్నారు. అలాగే.. మృతుడు రాజమోహన్‌కు ఆర్థిక లావాదేవీల విషయంలో గొడవలు ఏమైనా ఉన్నాయా?.. వ్యక్తిగత కక్షలు, భూవివాదాలు ఏమైనా ఉన్నాయా అనే అంశాలపైనా ఆరా తీస్తున్నారు. హనుమకొండ రాఘవేంద్రనగర్ కాలనీ చెందిన వెలిగేటి రాజమోహన్.. వడ్డేపల్లి ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్‌గా పని చేసి రిటైర్డ్ అయ్యారు.ఈ హత్య వరంగల్‌లో సంచలనం సృష్టించింది.. గతంలో తలా మొండెం వేరు చేసి హత్యలతో హడలెత్తించిన రంగంపేట ప్రాంతంలో ఈ దారుణం జరగింది.. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ జరుపుకున్నారు.. చివరి సారిగా అతని ఫోన్ రాత్రి 11 గంటల తర్వాత స్విచ్ ఆఫ్ అయిందని గుర్తించారు.. హంతకులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగాల్లోకి దింపారు.. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో దర్యాప్తు చేస్తున్నారు.

## రాత్రి 10 తర్వాత కిరాణ షాపు తెరిచి ఉంచినందున

### రెండురోజుల జైలు..



**మన వార్త** నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో కిరాణా షాపు నిర్వాకుడు రాత్రి 10 గంటల తర్వాత తెరిచి ఉ ఒచిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష పడిందని మూడవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేష్ తెలిపారు.ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని చంద్రశేఖర్ కాలనీలో నవంబర్ 30వ తేదీన చంద్రశేఖర్ కాలనీ నిజామాబాద్ కి చెందిన మోహన్ అనే వ్యక్తి తన యొక్క కిరణా షాప్ ని రాత్రి 10 గంటల తర్వాత (పరిమిత)కి మించి తెరిచి ఉంచటం వలన మూడవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేష్ కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. అనంతరం ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసిన పోలీసులు డిసెంబర్ 3వ తేదీన రెండవ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. మెజిస్ట్రేట్ కిరాణా షాప్ నిర్వాహకుడు మోహన్ కు రెండు రోజులపాటు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలియజేశారు. మూడవ టౌన్ ఏరియా పరిధిలో ఎవరైనా పరిమిత గంటలకు మించి షాపులు ఓపెన్ ఉంచినట్లు అయితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ మహ్హేష్ హెచ్చరించారు.

## కీచకుడ టీచర్ కు బుద్ధి చెప్పిన పేరెంట్స్




**మన వార్త** పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన టీచర్.. అందులోనూ మన సంస్కృతీ సంప్రదాయాలను తెలుగు బాషా ఉపాధ్యాయుడు అయ్యుండి కీచకుడిలా ప్రవర్తించిన టీచర్ కు చెప్పు దెబ్బలతో బుద్ధి చెప్పారు పేరెంట్స్.మంచిర్యాలలో చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి..మంచిర్యాల మార్కెట్ లోని జడ్పి గర్ల్స్ హైస్కూల్ లో తెలుగు పండిట్ గా పనిచేస్తున్న సత్యనారాయణ స్టూడెంట్లతో అసభ్యంగా ప్రవర్తించడంతో... ఆగ్రహానికి గురైన తల్లిదండ్రులు చెప్పు దెబ్బలతో బుద్ధి చెప్పారు. స్కూల్ గోడ దూకి పారిపోతున్న అతడిని వెంటాడి పట్టుకొని నడిరోడ్డుపై చితకబాదారు. గ్రేడ్ 2 పండిట్ అయిన సత్యనారాయణ ఇటీవల తెలుగు పండిట్ గా ప్రమోషన్ పొందారు. ఆయనకు మంచిర్యాల గర్ల్స్ హైస్కూల్ లో పోస్టింగ్ ఇచ్చారు. ఇక్కడ జాయిన్ అయినప్పటి నుంచి ఆరు, ఏడు క్లాస్ లకు టీచింగ్ చేస్తున్నాడు. బాలికలతో అసభ్యంగా ప్రవర్తిస్తూ మొబైల్ లో వారి ఫోటోలు తీసుకుంటున్నాడు. అంతేగకుండా దొంగచాటున పలువులు మహిళా టీచర్ల ఫోటోలు, వీడియోలు తీసుకుంటున్నాడు. అయన ప్రవర్తన గురించి స్టూడెంట్లు, టీచర్లు హెడ్ మాస్టర్ పద్మావతికి ఫిర్యాదు చేయగా, ఆమె డీఈవో దృష్టికి తీసుకెళ్లారు. ఆరోపణలపై ఎంఈవో మాళవిదేవిని మంగళవారం స్కూల్ లో విచారణ చేశారు. స్టూడెంట్లు, టీచర్ల స్టేట్ మెంట్లు రికార్డ్ చేసిన డీఈవోకు అందజేశారు. ఈ మేరకు సత్యనారాయణను సస్పెండ్ చేస్తూ డీఈవో యాదయ్య ఆర్డర్స్ జారీ చేశారు. మరోవైపు విషయం తెలుసుకున్న పలువురు తల్లిదండ్రులు స్కూల్ కు వచ్చి సత్యనారాయణను నిలదీశారు. ఆయన గోడదూకి పారిపోతుండగా వెంబడించి మార్కెట్ రోడ్ లో పట్టుకొని చెప్పులతో కొట్టారు. తప్పయింది.. క్షమించాలని వేడుకోవడంతో వదిలిపెట్టారు. ఈ విషయమై డీఈవో యాదయ్యను వివరణ కోరగా... సత్యనారాయణ స్టూడెంట్లు, టీచర్లతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్టు రుజువుకావడంతో సస్పెండ్ చేశామన్నారు.

## నోట్స్ రాయలేదని.. విద్యార్థిని చితకబాదిన ప్రిన్సిపాల్




**మన వార్త** నోట్స్ రాయలేదని విద్యార్థిని చెట్టుకు వేలాడదీసి కొట్టాడు ప్రిన్సిపాల్. సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండల కేంద్రంలోని అక్షర పబ్లిక్ స్కూల్ లో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఏడవ తరగతి విద్యార్థిని నవీన్ కు గాయాలు కావడంతో.స్టూడెంట్ తల్లిదండ్రులు స్కూల్ కు వచ్చి ప్రిన్సిపాల్ ను నిలదీశారు. విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు పోలీసులు. మళ్ళీ తప్పు చేయనని రాత పూర్వకంగా హామీ ఇచ్చి క్షమాపణ చెప్పారు స్కూల్ ప్రిన్సిపాల్ అహ్మద్.




## బిఆర్ఎస్వీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు



**జహీరాబాద్, డిసెంబర్ 3 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామంలో బియర్ఎస్వీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. బిఆర్ఎస్వీ నాయకులు చేపట్టిన గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామ సాంఘిక సంక్షేమ పాఠశాలను, జూనియర్ కళాశాలను సందర్శించడానికి బిఆర్ఎస్వీ నాయకులు వెళ్ళారు. ఈ సందర్భంగా వారిని కోహీర్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. అరెస్టును బిఆర్ఎస్వీ విద్యార్థి విభాగం జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు రాకేష్ ఖండించారు. అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరని, విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి వెళ్లిన నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరియైన సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి, మంచి పౌష్టిక ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు బండి మోహన్, ఓంకార్, శివప్పా, మధు, ప్రణీత్ రెడ్డి, సందీప్ తదితరుల పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వీల్ చైర్లను అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..




**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 3 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ( వికలాంగుల దినోత్సవం) సంధర్భంగా జీ.హెచ్.యం.సి అల్వాల్ సర్కిల్ లోని ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు, దివ్యాంగులకు వీల్ చైర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూదివ్యంగులను కలిసి వారితో సమయం గడపడం సంతోషంగా ఉన్నదని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం కోసం కృషి చేస్తానని,అదే విధంగా గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం దివ్యంగులకు అమలు చేసిన పెన్షన్ కు రెట్టింపు పెన్షన్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి వాళ్ళు ప్రకటించిన విధంగా పెన్షన్ స్కీమును అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్, కార్పొరేటర్ విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, పి. ఓ. మధుసూదన్, ఆర్.పి.లు ఆశా వర్కర్లు బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ వికలాంగుల దినోత్సవంలో పాల్గొన్న మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 3 మన వార్తా జిల్లా ప్రతినిధి అంతోని** : అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్బంగా మల్కాజిగిరి జి ఎచ్ ఎం సి సర్కిల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదగా పూలమాల వేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం పద్మావతి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. పాటు వివిధ రంగాల్లో కార్యక్రమాలు చేసిన వికలాంగుల సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి. రాజశేఖర్ రెడ్డి. డిప్యూటీ కమీషనర్ డి. రాజు ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లికార్జున వికలాంగుల రిసార్ట్స్ పర్సన్ దాసరి. బాబు జి ఎచ్ ఎం సి సర్కిల్ ఆర్. పి లు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి కి ఘన నివాళి



**-ప్రభుత్వ హాస్పటల్లో పండ్లు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం..**

**హుజూర్ నగర్ డిసెంబర్ 3 మనవార్త**

హుజూర్ నగర్ పట్టణంలోని అడ్డరోడ్ సెంటర్లో ఈరోజు తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ ఆచారి 15వ వర్ధంతిని హుజూర్ నగర్ విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది.సరిగ్గా 15 సంవత్సరాల క్రితం తెలంగాణ మలిదశ ఉద్యమం ఒక్కసారిగా ఉవ్వెత్తునా ఎగిసింది అదే మన శ్రీకాంత్ చారి వీరమరణం(03-12-2009)ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంత ఉద్యమించినా. ఎన్ని పోరాటాలు చేసినా.. ప్రభుత్వాల నుంచి ఎలాంటి స్పందన రావట్లేదని తలచి. తెలంగాణ తల్లికి తన అత్మార్పణంతోనైనా పాలకుల మనసుల్లో చలనం వస్తుందని భావించాడు. తన ఆత్మాహుతితోనైనా తెలంగాణ ఉధ్యమ జ్వాలలు హస్తినకు తగులుతాయని ఆకాంక్షించాడు. 2009 నవంబరు 29న హైదరాబాద్లోని ఎల్బీనగర్ చౌరస్తాలో జరిగిన ధర్నాలో నడి రోడ్డు మీద. అందరూ చూస్తుండగానే ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. ఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాడి. 2009 డిసెంబర్ 3 న శ్రీకాంతా చారి హైదరాబాద్లోని యశోదా ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చేపూరి నరసింహ చారి రాగి శ్రీనివాసచారి వీరబ్రహ్మేంద్రస్వామిదేవాలయ అధ్యక్షులు తాళ్లూరు హను మాచారి కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షులు గోదూరి బ్రహ్మచారి ప్రధాన కార్యదర్శి దేశోజు ఉపేంద్ర చారి పాలోజు వీరాచారి చికాకుల శ్రీనివాసచారి నెమోజు నవీన్ లింగగిరి దుర్గా నవీన్ చారి చింతూజు శివాచారి శ్రావణ్ విక్రమ్ చల్లాల శ్రీనివాసచారి శంకరాచారి బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సార్ ఆశీస్సులతో సీఎంఆర్ఎఫ్ ఫండ్



**హుజూర్ నగర్ డిసెంబర్ 3 మనవార్త**

హుజూర్ నగర్ నియోజకవర్గం కితవారిగూడెం గ్రామంలో గుండు పూలమ్మ %ష% గుండు సైదులు కుటుంబం బీదవారైనందున వారికి ప్రభుత్వం సీఎంఆర్ ఫండ్ ఉత్తమ్ సార్ ఆశీస్సులతో మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ మియా మరియు గ్రామ ప్రధానకార్యదర్శి నర్సింగ్ వెంకటేశ్వర్లు,మరియు నాయకులు దొంతగాని అంజయ్య ఆధ్వర్యంలో గుండు పూలమ్మ కి.రూల్ 60 వేల రూపాయల చెక్కుని మంత్రి క్యాంప్ ఆఫీసులో అందజేసినారు అందులకు నాకు ఆర్థికంగా ఆదుకున్న.మంత్రి ఉత్తం సార్ కి మరియు చాంద్ మియాకి అభినందనలు తెలియజేస్తున్నాను.

## కాసోజు శ్రీకాంత చారి వర్ధంతి ఘనంగా నిర్వహించిన అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ




**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 3 మన వార్త జిల్లా ప్రతినిధి** : ప్రతేక్య తెలంగాణ రాష్ట్రం కోసం తమ అమూల్యమైన ప్రాణ తాగ్యం చేసిన అమరుడు కాసోజు శ్రీకాంత చారి వర్ధంతి సందర్బంగా అంబేద్కర్ నగర్ కాలనీలో నిర్వహించిన అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి,తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం,గద్దర్ అభిమానుల సంఘం, జజ్జనక కళా మండలి. ఘనమై న నివాళులు అర్పించారు.మలిదశ తెలంగాణకు తొలి అమరుడు తన అమరతత్వంతో యావత్ తెలంగాణ లో రాష్ట్ర సాధనకై ముందడుగు వేసిన విద్యార్థి లోకం మలిదశ ఉద్య మానికి ఊపిరిలూదిన తెలంగాణ ముద్దు బిడ్డలు,తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టిన ఉద్యమాకారులు తెలంగాణ ప్రజలందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన, అసువులు బాసిన పోరాట యోధులకు జోహార్లు తెలుపుతు సామాజిక తెలంగాణ కోసం అడుగులు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి.యల్. యాదగిరి,జి.రాజయ్య, యస్.శివశంకర్, సి.యల్.కృష్ణ,రైల్వే బాలరాజ్,సి.వై.సురేష్,మూర్తి,దాస్,జే.యాదగిరి,నరసింహ,ఐలయ్య,కే.శ్రీనివాస్. బోరింగ్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు




**-విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి సైదా నాయక్...**

**హుజూర్ నగర్ డిసెంబర్ 3 మనవార్త**

సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ లోని భవిత కేంద్రం నందు సమగ్ర శిక్షా అభియాన్ - విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి సైదా నాయక్ అధ్యక్షతన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సైదా నాయక్ మాట్లాడుతూ దివ్యాంగులైన చిన్నారులలో వైకల్యం అనేది వారి శరీరానికే గాని వారి మనసుకు కాదని వారి నైపుణ్యానికి అనుగుణంగా తర్ఫీదు నివ్వడానికే భవిత కేంద్రాలు ఉన్నాయని వాటిని తల్లిదండ్రులు సక్రమంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం మండల నోడల్ అధికారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్షాభియాన్ సహకారంతో ఉచిత ఉపకరణాలు, ఉచిత ఆపరేషన్స్ అలవెన్సెస్ మరియు ఫీజియోథెరపి వంటి సేవలు అందిస్తున్నందున భవిత కేంద్రం నందలి ఐఈఆర్పి సేవలను వినియోగించుకోవాలని కోరారు.ప్రైమరీ పాఠశాల హెడ్ మాస్టర్ సుహాసిని మాట్లాడుతూ దివ్యాంగా చిన్నారులకు భవిత కేంద్రాలు ఎంతగానో సహాయపడతాయి కాబట్టి ఈ కేంద్రాలను ఈ చిన్నారుల తల్లిదండ్రులు తప్పక ఉపయోగించుకొని చిన్నారుల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని తెలిపారు. ఆటలలో పాల్గొన్న ప్రతి ఒక్క చిన్నారికి బహుమతిని అందిచడం జరిగింది ఫీజియోథెరపిస్ట్ మీరా చిన్నారుల కోసమని తెచ్చిన కేక్ ను చిన్నారులతో కట్ చేయించారు మఠంపల్లి మండలంలో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ నందిపాటి సైదులు కుమారుడు తేజా ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు పండ్లు స్వీట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పి పెండెం శ్రీనివాస్ గోవింద్ , సిఆర్పి సైదులు,ఎల్డిఏ అబ్దుల్ అలీం మెసెంజర్ జయరాజు కేర్ గివ్ వాలంటీర్ నాగమణి మరియు హుజుర్నగర్ మండలం లోని దివ్యాంగ చిన్నారులు వారి వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దళితులపై దాడి కేసులో బాధితులను సాక్షులను బెదిరిస్తున్న నిందితులపై కేసు నమోదు చేయాలి




**-బిదళిత బహుజన ఫ్రంట్ డిమాండ్..**

**గజ్వేల్ డిసెంబర్ 03(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముద్దాపురం గ్రామంలో దళితులపై దాడి చేసిన కేసులో బాధితులను సాక్షులను కేసు ఉపసంహరించుకోవాలని బెదిరిస్తూ సాంఘిక బహిష్కరణకు పాల్పడుతున్న నిందితులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ డిమాండ్ చేశారు. నిందితులపై చర్యలు తీసుకోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్, కుకునూర్ పల్లి ఎస్సై ని బాధితులతో సాక్షులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ 2021 సంవత్సరంలో దసరా వేడుకల్లో దళితుల పై దాడి చేసిన సంఘటనలో 19 మందిపై కేసు నమోదు అయింది అన్నారు. ప్రస్తుతం కేసు సంగారెడ్డి ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక కోర్టులో ట్రయల్ జరుగుతున్నందున కేసును ఉపసంహరించుకోవాలని నిందితులైన తుమ్ శ్రీకాంత్ తదితరులు బాధితులను, సాక్షులను బెదిరిస్తూ భయాబంతులకు గురి చేస్తున్నారన్నారు. బాధితులతో సాక్షులతో ఎవరు మాట్లాడొద్దని మాట్లాడితే 50 వేల జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా బాధితుల సాక్షుల ను పనులకు పిలవద్దని వారి ఇండ్లలో పాలు పోయొద్దని వారి ఇల్లు కట్టదని వారికి వ్యవసాయనికి నీరు అందించద్దని తదితర రూపాల్లో వేధిస్తున్నారన్నారు. కనుక బాధితులకు సాక్షులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు సాంఘిక బహిష్కరణకు ప్రయత్నిస్తున్న నిందితులపై మరో కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. బాధితులను సాక్షులను బెదిరిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యం చేస్తున్నారని కమిషనర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులికల్పన, జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్ బాధితులైన రాజవ్వ పెద్ద నరసయ్య సాక్షులు ప్రతాప్ అనురాధ స్వప్న కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలు



**హుజూర్ నగర్ డిసెంబర్ 3 మనవార్త**

హుజూర్ నగర్ నియోజకవర్గం చింతలపాలెం లో ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించిన వికలాంగుల జిల్లా మహిళా అధ్యక్షురాలు నరాల రాజ్యలక్ష్మి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా చింతలపాలెం ఎస్సై అంతిరెడ్డి, చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎన్నో అవరోధాలను,కష్టాలను ఎదుర్కొంటూ జీవితాన్ని జయస్తూ మనందరికీ స్ఫూర్తినిస్తున్న వికలాంగులకు మనం చేయూతనిస్తూ వారిని అభిమానించాలని కోరారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వచ్చినటువంటి వికలాంగులకు,వృద్ధులకు పండ్లు స్వీట్స్ పంపిణీ చేశారు.

## విద్యార్థులకు మెరుగైన భోజనం అందించడం మనందరి బాధ్యత

**-సైదాపూర్ తహశీల్దార్ దూలం మంజుల..**

**సైదాపూర్ డిసెంబర్ 3 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాలని సైదాపూర్ మండల తహశీల్దార్ దూలం మంజుల పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మార్వో కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం ఎంఈఓ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని, వంట చేసే పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తాజా కూరగాయలు వినియోగించాలని సూచించారు. త్వరలో మధ్యాహ్నం భోజన కార్మికులకు వంట సామాగ్రి మంజూరు కానుందని వారి సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఎన్ ఓ రవీంద్రా చారి. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్ ప్రభాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఎంఐఎస్ వరలక్ష్మి సిఆర్పి రమేష్ తదితరులతో పాటు మండలములోని అన్ని పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ ప్రాంత ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె వైద్య నిపుణులను నియమించాలని

## రాష్ట వైద్య శాఖ మంత్రి వినతి పత్రం ఇచ్చిన సబ్బని వెంకటే



**హుజురాబాద్, డిసెంబర్3 (మనవార్త )**

హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో సమస్యలపై ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్ ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ తన గళం వినిపిస్తున్నారు. సెగ్మెంట్ పరిధిలో విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు తన వంతుగా కృషి చేస్తూనే%ౌ% ప్రభుత్వాల పరంగా చేయాల్సిన విషయాలపై సామాజికవేత్త తన వాయిస్ వినిపిస్తున్నారు. ప్రజల పక్షాన ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్తూ పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నారు. ఇటీవల జమ్మికుంట సివిల్ హాస్పిటల్ ను సందర్శించి వసతుల కల్పన, వైద్య నిపుణుల కొరత గురించి వాకబు చేశారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో గుండె వైద్య నిపుణుల కొరత, ఆవశ్యకత గురించి తెలుసుకుని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా ని కలిసి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. తనతో ఉన్న సన్నిహిత్యం కారణంగా మంత్రి కూడా సానుకూలంగా స్పందించి.. త్వరలో అధికారులతో మాట్లాడి గుండె వైద్య నిపుణులను నియమిస్తానని హామీ ఇచ్చారని సబ్బని వెంకట్ వెల్లడించారు.

## ఆశా వర్కర్ల సర్వే పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



**-సి ఐ టి యు జిల్లా నాయకులుఎస్ కే యాకూబ్..**

**హుజూర్ నగర్ డిసెంబర్ 3 మన వార్త**

హుజూర్ నగర్ నియోజకవర్గం గరిడేపల్లి పిఎస్ డాక్టర్ కి వినతి పత్రం ఇస్తూ సిఐటియు జిల్లా నాయకులు యస్. కె యాకూబ్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల వివిధ సర్వేల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని 2023లో 21 లో మూడుసార్లు సర్వే చేసిన ఆల్బెండజోల్ టాబ్లెట్లు ప్రోగ్రాం అమౌంట్ కూడా రెండుసార్లు పెండింగ్లో ఉన్నాయని పల్స్ పోలియో 2024లో రెండు పేమెంట్లు పెండింగ్లో ఉన్నాయని పల్స్ పోలియో బిల్లు కూడా ఒక బిల్లు పెండింగ్లో ఉందని టీవీ సర్వే చేసిన బిల్లులు కూడా ఆరు నెలల పాటు కంటిన్యూగా ఆశ వర్కర్లు సర్వే చేస్తే వాటి బిల్లు కూడా ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు బిల్ పేపర్స్ జిరాక్సు కూడా వీరికి ఇచ్చే వీరికి ఇచ్చే 99 వందలు జీవితంలోనే జిరాక్సులు తీయవలసి వస్తుందని టీఏడీఏలు కూడా పెండింగ్ లోనే ఉన్నాయని నెలకు రెండుసార్లు పిహెచ్ మీటింగులకు వస్తే చార్జీలు కూడా ఇంతవరకు చెల్లించలేదని యాకూబ్ అన్నారు ఓ పక్క ప్రభుత్వ సర్కిల్ జారీ చేసి బిల్లులు మొత్తం శాంక్షన్ అయినట్టుగా చెప్తుంటే అధికారులు ఎందుకు చెల్లించడం లేదని యాకూబ్ అన్నారు వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించి ప్రభుత్వం ఎన్నికల ముందు కనీస వేతనం 26000 ఇస్తానని హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని ఈ కార్యక్రమంలో ఉమా లక్ష్మి కోటేశ్వరమ్మ అంజమ్మ ధనలక్ష్మి జయమ్మ సుధా భద్రమ్మ పాల్గొన్నారు.

## సైదాపూర్ మండలం లో పశు వైద్య శిబిరం ప్రారంభం...



**సైదాపూర్:- డిసెంబర్ 3 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

సైదాపూర్ మండలం రాయికల్, వెంకటేశ్వరపల్లే లో జాతీయ సేవా పథకంలో భాగంగా పశువైద్య శిబిరాన్ని మంగళం రోజు మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల రైతులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగించు కొని పశువులకు వచ్చే వ్యాధులను నివారించాలని వారు చెప్పారు. ఇందులో భాగంగానే 106 పాడి పశువులకు గర్భ పరీక్షలు, రక్తసంబంధిత పరీక్షలు నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పశు గణనాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ సత్య ప్రసాద్ రెడ్డి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ విజేందర్ రావు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి

**-16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీయాలి..**
**-ఉత్పత్తిలో నాణ్యత, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి..**
**-ఏరియా జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు..**

**మంచిర్యాల్ డిసెంబర్ 03 మన వార్త ప్రతి నిధి**

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ను దృష్టిలో ఉంచుకుని సింగరేణితో ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరిపడా బొగ్గును సరఫరా చేసేందుకు వీలుగా రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తి సాధనకు వీలుగా రోజుకు 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న 120 రోజుల్లో ప్రతీ నిమిషం విలువైనదని.. ఉత్పత్తి లక్ష్య సాధనకు అన్ని ఏరియాలు సమష్టిగా కృషి చేయాలన్నారు.మంగళవారం అన్ని ఏరియాల జీఎంలతో ఉత్పత్తిపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గనులలో ప్రతీ నిమిషం ఉత్పత్తికి కీలకమైనదని, ఆలస్యంగా ఉత్పత్తి కార్యకలాపాలు జరగకుండా ప్రతీ గని మేనేజర్, ప్రాజెక్టు అధికారి చొరవ తీసుకోవాలన్నారు. ఉదయం 7 గంటల వరకు అందరు అధికారులు గనుల వద్దకు చేరుకుని కార్మికులకు దిశా నిర్దేశం చేయాలని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ విధిగా 8 గంటల పాటు పనిచేసేలా చూడాలని, క్రమశిక్షణ పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నూతన ప్రాజెక్టులైన కొత్తగూడెంలోని వీకే ఓసీ, ఇల్లందులోని రోంపేడు ఓసీలో వచ్చే మూడు నెలల్లో ఉత్పత్తి ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. అదే సమయంలో ఒడిశా నైనీ బ్లాక్లో చెట్ల గణన కొంత పూర్తయిన నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తితో ముడిపడిన ఇతర కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, వేంకటేశ్వరరెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) డి.రవిప్రసాద్, కార్పోరేట్ జీఎంలు, ఏరియా జీఎంలు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ



**-కల్వకుర్తి నియోజకవర్గం..**

**డిసెంబర్ 2 మన వార్త ప్రతినిధి.** కల్వకుర్తి పట్టణంలో ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఈరోజు పట్టణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల బస్టాండ్ దగ్గర నుండి పురపాలక సంఘం కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నారాయణరెడ్డి మహబూబ్నగర్ చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. తదుపరి పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపాలిటీ సిబ్బంది అందరికీ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. అలాగే మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మహిళా గ్రూపులకు 1.30.00.000 రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్. కరెంటు ఏఈ. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్. కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు తాలూకా ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## శ్రీకాంత్ చారి వర్ధంతి వేడుకలు



**శంకరపట్నం:-డిసెంబర్ 03(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంత్ చారి 15వ వర్ధంతి సందర్భంగా శంకరపట్నం మండలం కేశవపట్నంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి విశ్వబ్రాహ్మణులు,తెలంగాణ ఉద్యమకారులు నివాళులర్పించారు. మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాధన కోసం అమరుడయ్యాడని, పేర్కొన్నారు. ఆయన విగ్రహాన్ని కేశవపట్నంలో ఏర్పాటు చేసేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కులగణన సర్వేలో పంచ వృత్తులైన విశ్వబ్రాహ్మణ కులస్తులుగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు తాటికొండ సధానందం ఉద్యమకారుల జిల్లా ఫోరం అధికార ప్రతినిధి రాసమల్ల శ్రీనివాస్,రజక సంఘం మండల అధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి, మైనార్టీ సంఘ నాయకుడు అఫ్జల్, కృష్ణ,కస్తూరి రమేష్, ఓదెల దేవరాజు,రవీంద్ర చారి,రాజు,సంతోష్ లింగమూర్తి,శ్రీనివాస్,బాబన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్గాను రాగి నాగరాజు సన్మానించిన రూలర్ అర్బన్ నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు



**వేములవాడ, డిసెంబర్ 03 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

నూతనంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాగి నాగరాజు ను వేములవాడ రూలర్ అర్బన్ నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు మంగళవారం రోజున సన్మానించారు. కావున మా నాయి బ్రాహ్మణ సోదరునికి డైరెక్టర్గా ఆకాశం ఇచ్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్దపెల్లి నరసయ్య, ప్రధాన కార్యదర్శి కళ్యాణం లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కోత్వాల్ నరసింహులు, గడ్డం తిరుపతి, గడ్డం నరేష్, కోశాధికారి వెలిశాల తిరుపతి, సూత్రం శ్రీనివాస్, ఓరుగంటి శ్రీశైలం, వడ్నాల తిరుపతి, గంగిపల్లి రవి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల,డిసెంబర్ 3 (మనవార్త ప్రతినిధి సాకేత)**

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి పనుల్లో సంజయ్ కుమార్ పాల్గొన్నారు. 5 కోట్ల నిధులతో మహిళ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. పురాణి పేట్ ,కొత్త వాడ స్కూల్ లలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. మహిళలకు కూడా ఏమాత్రం ప్రాధాన్యత తగ్గకుండా మహిళ శక్తి మంచి కార్యక్రమంతో మహిళలు రుణాలు తీసుకుని వ్యాపారం చేసి లాభాలు పొందాలని ,ఉచిత విద్యుత్, సిలిండర్ 500,ఉచిత బస్ ఇలా అనేక పథకాలు ప్రభుత్వ అమలు చేస్తోందని వాటిని వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఏడాది పాలనలో 55 వేల ఉద్యోగాల భర్తీ జరిగిందని అంతేకాకుండాజగిత్యాల జిల్లాకు రెండు కొత్త అంబులెన్స్ లు మంజూరు అవడం చాలా సంతోషంగా ఉందని, 5 కోట్లతో టి ఆర్ నగర్ లో అడ్వాన్స్ టెక్నికల్ కేంద్రం స్కిల్ యూనివర్సిటీ కి అనుసంధానం చేయటం జరిగిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ 100 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేసానని,అసంపూర్తి గా ఉన్న పనులు పూర్తి చేయటానికి ప్రభుత్వం తో కలిసి పనిచేస్తానని,అందరి సహకారం తో జగిత్యాల అభివృద్ధి కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభను విజయవంతం చేయండి



**డిసెంబర్ 3 మన వార్త ప్రతినిధి**

నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య ఆమనగల్ పట్టణం కేంద్రంలో రేపు అనగా 4న బుధవారం రోజున ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహా పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఆమనగల్లు మార్కెట్ కమిటీ యార్డులో ఉదయం 9.30 నిమిషాలకు కార్యక్రమం ప్రారంభం హాజరుకానున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు జూపల్లి కృష్ణారావు ఇన్చార్జి మినిస్టర్ దామోదర రాజనర్సింహ పార్లమెంట్ సభ్యులు మల్లురవి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీ చంద్ రెడ్డి. పాల్గొననున్నారు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల శ్రేణులు హాజరుకావాలని పిలుపునిస్తూ ఆమనగల్లు ప్రభుత్వ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఈనెల 4న బుధవారం ఉదయం 9.30లకు ఆమనగల్లు మార్కెట్ కమిటీ యార్డులో ఏర్పాటు చేస్తున్నట్లు నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య తెలిపారు.

## బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన



**శంకరపట్నం:-డిసెంబర్ 03(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**శంకరపట్నం మండలం కేశవపట్నం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం బాల్య వివాహాలపై ఐసిడిఎస్ అధికారులు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల పై రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. అమ్మాయిలు18 సంవత్సరాలు,అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండితేనే వివాహాలు చేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాల వయస్సు నిండకుండా బాలికలకు ఎట్టి పరిస్థితుల్లో వివాహం చేయరాదని తెలిపారు. బాల్య వివాహాలతో జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మంచి భవిష్యత్తు కోసం బాలికలు బాగా చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ శాంత, ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ స్రవంతి, ఐసిపిఎస్ అధికారి సదినేని రమేష్, ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజం కోర్స్ విద్యార్థుల క్షేత్ర పర్యటన సందేహాలు నివృత్తి చేసిన జగిత్యాల్ రూరల్ ఎస్ హెచ్ ఓ సదాకర్




**జగిత్యాల,డిసెంబర్ 3 (మౌనం వార్త ప్రతినిధి సాకేత)**

జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిజం సర్టిఫికెట్ కోర్స్ విద్యార్థులు మంగళవారం రోజు క్షేత్ర పర్యటనలో భాగంగా జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని పోలీసు శాఖ పనితీరు విధానాలు నిబంధనలు అడిగి తెలుసుకున్నారు. ఉర్దూ తెలుగు ఆంగ్ల మాధ్యమానికి చెందిన 25 మంది విద్యార్థులు పాల్గొని పోలీసు సిబ్బందితో ప్రశ్నలను అడిగి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. జర్నలిజం కోర్సు ఇంఛార్జి ఖాన్ జియా ఆధ్వర్యంలో ఈ యొక్క పర్యటన జరిగింది. జగిత్యాల్ రూరల్ ఎస్ హెచ్ ఓ సదాకర్ మాట్లాడుతూ ..జగిత్యాల మండలానికి సంబంధించి చుట్టుపక్కల ఉన్న 32 గ్రామాలు పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తాయని, భూ తగాదాలు, కుటుంబ తగాదాల తో ఎక్కువ మంది పోలీస్ స్టేషన్ కు వస్తున్నారని, ఇదివరకటితో పోలిస్తే ఇప్పుడు ఎఫ్ఐఆర్ చేయడం అనేది చాలా సులభతరమైందని పేర్కొన్నారు. విద్యార్థులు అడిగిన అనేక ప్రశ్నలకు ఎస్ హెచ్ ఓ సదాకర్ సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లేడీ హెడ్ కానిస్టేబుల్ పి కుమారి మాట్లాడుతూ.. షీ టీం సైబర్ క్రైమ్ లు తదితర అంశాలపై సమాచారాన్ని విద్యార్థులకు తెలిపి పోలీస్ నెంబర్ 100 యొక్క ఉపయోగాన్ని కూడా వివరించారు. జర్నలిజం విద్యార్థులు వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని అందరికీ అర్థమయ్యేలా వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకరయ్య, క్రైమ్ రైటర్ సైఫుల్లా, అలాగే కాలేజీ యాజమాన్యం నుండి పొలిటికల్ సైన్స్ లెక్చరర్ యాస్మిన్ సుల్తానా ,ఇంగ్లీష్ లెక్చరర్ సునీత మరియు విద్యార్థులు ,పాల్గొన్నారు.

## నూతన జిల్లా కమిటీ సభ్యులకు "లిఅవగాహన సదస్సు"



**గజ్వేల్ డిసెంబర్ 03 ( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

తెలంగాణ రెసిడెన్షియల్గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ల గురుకులాల విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల నాణ్యమైన విద్య, ఆహారం, ఆరోగ్యం, వసతి మరియు విద్యా సంస్థలు, సంస్థల అధ్యాపకులు, అధికారుల సమగ్ర అభివృద్ధి కోసం సిద్దిపేట జిల్లా తెలంగాణ రెసిడెన్షియల్ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ తల్లిదండ్రుల సంఘం నిరంతరం పనిచేస్తుంది. ఈరోజు జిల్లా కమిటీని ప్రలక్షణ చేస్తూఎన్నుకోవడం జరిగింది నూతన జిల్లా కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు మరియు గురుకుల పాఠశాలల పరిరక్షణకై -నూతన జిల్లా కమిటీ సభ్యుల పాత్ర అనే అంశంపై సమావేశం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల నరసింహులు రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు బుట్టి బిక్షపతి సానాది నర్సింగరావు కవిత రెడ్డి , అధ్యక్షులు దశరథం. నూతనంగా ఎన్నుకున్న సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి. మహిళా అధ్యక్షురాలు భవాని. ప్రధాన కార్యదర్శి దయాకర్ మహిళా ప్రధాన కార్యదర్శి దేవి రజిత . ఉపాధ్యక్షులు మహేష్. కోశాధికారి మునిగడప రమేష్.శ్రీనివాస్. సతీష్ అధికార ప్రతినిధులు స్వామి. మల్లేష్ .మంగ సోషల్ మీడియా కన్వీనర్ చిట్యాల ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంతచారి ప్రాణ త్యాగంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగింది



**డిసెంబర్ 2 మన వార్తా ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలిప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి వేడుకలు కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాంత్ చారి తొలి ప్రాణ త్యాగమే రాష్ట్ర ఏర్పాటుకు పునాది పడిందని తెలిపారు. రాష్ట్రం కోసం తన నిండు ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి శ్రీకాంత్ చారి అని తెలిపారు. అలాంటి త్యాగమూర్తి కి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ నాయకులు నరసింహ లక్ష్మణాచారి శ్రీను నాయక్ పాండు నాయక్ రామచంద్రయ్య మహేష్ వెంకటేష్ అంజి శ్రీను కృష్ణ కుమార్ పాండు దేవా మల్లేష్ వెంకటేష్ సూర్య బన్సీ యాదయ్య కిషన్ నాగేష్ రాజేష్ సక్రు జగన్ వినోద్ శ్రీకాంత్ టిల్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భవిత సెంటర్ లో దివ్యాంగుల దినోత్సవం



**శంకరపట్నం:- డిసెంబర్ 03(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కేశవపట్నం భవిత సెంటర్లో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు పరుగు పందెం, డ్రాయింగ్, కుర్చీ ఆసనం వంటి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన దివ్యాంగుల విద్యార్థులకు ఎంఈఓ లక్ష్మీనారాయణ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్, హెచ్ఎం సుభాష్, ఐ ఆర్పి నరేందర్, ఫాతిమా, హెచ్ఎం సుజాత, సిఆర్పి కొమురయ్య పాల్గొన్నారు.

## లా డే సందర్భంగా సీనియర్ న్యాయవాదులకు ఘన సన్మానం





**వేములవాడ డిసెంబర్ 03 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** న్యాయవాదుల దినోత్సవాన్ని పురస్కరించుకుని టిపిసిసి జాయింట్ కన్వీనర్ భూక్యా రజనీష్ ,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లేపెల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో మంగళవారం పలువురు సీనియర్ న్యాయవాదులను ఘనంగా సన్మానించారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల మీటింగ్ హల్ లో న్యాయ వాద వృతి లో 35 సం. లు పైబడిన సీనియర్ న్యాయవాదులు గులాబీల మల్లారెడ్డి పటేల్, మరొజు రామకృష్ణ చారి, మెట్ట అనిల్ కుమార్, డి మల్లయ్య, కుసుంబా కృష్ణ రావు, కొరివి వేణు గోపాల్ లను శాలువా, బొకే లతో ఘనంగా సన్మానించారు. ఇటీవల కాంగ్రెస్ లీగల్ సెల్ మీడియా కన్వీనర్ గా నియమితులైన కొత్త ప్రకాశ్ ను శాలువా, బొకే తో సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతు న్యాయవాది వృతి లో ఎంతో పవిత్ర మైనదని జూనియర్ న్యాయవాదులు కేసుల విషయం లో డౌట్ లు ఉంటే సీనియర్ ల సలహాలు సూచనలు తీసుకోవాలని, డబ్బులే ముఖ్యం కాదని అన్నారు. ఎంత సీనియర్ ఐన నిత్య విద్యార్థి నని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ లీగల్ సెల్ బాద్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ బాధ్యులు వి కృష్ణ, కె శంకర్, శ్రీకాంత్, శ్రీరాముల కిషన్, సృజన్, రాజు, బాలకిషన్, రాచకొండ ప్రభాకర్, పర్లపెల్లి వేణుగోపాల్, లక్ష్మన్ రావు, చక్రధర్, ప్రభాకర్, ఆంజనేయులు తదతరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం



**వేములవాడ, డిసెంబర్ 03 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్యూజె (ఐ) ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ లను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు కొల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ రొండి రాజు, కనికరపు రాకేష్ ఎన్నిక హర్షణీయమని కొనియాడారు. రైతాంగానికి అమూల్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు జుట్టు మల్లేశం, తాటిపల్లి నర్సింహ స్వామి, ప్రధాన కార్యదర్శి గున్నాల నరేష్, పట్టణ అధ్యక్షులు కోడం కనకయ్య, ఏనుగుల శ్రీనివాస్, కిషన్, దూస రాజు, గణేష్, సుల్తాన్ శేఖర్, హరీష్ తదితరులు ఉన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తా అని మోసం చేసిన ఇద్దరు వ్యక్తుల రిమాండ్



- **-వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్...**

**వేములవాడ డిసెంబర్ 03 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** నిందితుల వివరాలు :- A-1 బందరకంటి తిరుపతి దుర్గయ్య, 45 సం, ఉప్పర మల్యాల, గంగాధర మండలం, కరీంనగర్ జిల్లా. A2 గుమ్మా జగన్నాధ రావు వెంకట రమణ మూర్తి, 56 సం, బ్రాహ్మణ ఇం. నెం. 1-176/8-16,వికాస్ నగర్, మంచిర్యాల గ్రామంజిల్లా.వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన ఎడపల్లి స్వామి అనే వ్యక్తి ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఉద్యోగం ఇప్పిస్తా అని నమ్మించి అతని వద్ద డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేసినందుకు గాను ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్టు వేములవాడ రూరల్ ఎస్ ఐ.మారుతీ తెలిపారు. కేసు వివరాలు.. గంగాధర మండలం ఉప్పర మల్యాల కి చెందిన బందరకంటి తిరుపతి ఫిర్యాది కి అవుట్ సోర్సింగ్ జాబ్ ఇప్పిస్తా అని 260000/- రూపాయలు తీసుకున్నాడు, మంచిర్యాల కి చెందిన గుమ్మా జగన్నాధ రావు అనే వ్యక్తి మున్సిపల్ డేటా ఎంట్రీ జాబ్ ఇప్పిస్తా అని 240000/- రూపాయలు తీసుకున్నాడు తర్వాత జాబ్ గురించి జగన్నాథం ని అడగగా హైదరాబాద్ లో సర్వే జాబ్ వుంది అని పవన్ రాజ్ అనే వ్యక్తి ని పరిచయం చేసి ఇంటర్వ్యూ నిర్వహించి పవన్ 280000/- రూపాయలు తీసుకున్నాడు ఉద్యోగం ఇప్పించలేదు ముగ్గురు కలిసి స్వామి వద్ద నుండి మొత్తం 7,80,000/- రూపాయలు తీసుకొని ఎలాంటి ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసినారు, వీరి బాధితులు ఎవరైనా ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగలరు. ఉద్యోగాలు ఇప్పిస్తా అని మోసం చేసే వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలి అని, ఆన్లైన్ లో కూడా ఉద్యోగాలు ఇప్పిస్తాం అనే సైట్ ల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి అని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సూచించారు.

## ప్రజా సంక్షేమం అభివృద్ధి దిశగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటే ప్రజా పాలన సాధించినట్టే ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**నిజాంపేట్, డిసెంబర్ 3(, మన వార్త ప్రతినిధి రాజు)** ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మున్సిపల్ కార్మికులకు పిపిఈ కిట్లను అందజేసి పారిశుద్ధ్య నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన కార్మికులను సన్మానించారు. అనంతరం స్వానిధి స్వయం సహాయక బృందానికి రుణంగా మంజూరుచేసిన 2 కోట్ల 37 లక్షల 70 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రభుత్వమేదైనా ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నప్పుడే ప్రజా పాలన సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎండి. సాబీర్ అలీ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు పెన్షన్ నాలుగు వేలు చేసిన ఘనత కేసీఆర్ :మాధవరం కృష్ణా రావు



**కూకట్పల్లి, డిసెంబర్ 3(మనవార్త ప్రతినిధి రమేష్)** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వికలాంగులకు అండగా నిలిచి దేశంలో ఎక్కడ లేని విధంగా రెండు వందల రూపాయల పెన్షన్ నాలుగు వేల రూపాయలు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజక వర్గంలోని కే.పి. హెచ్.బి కాలని డివిజన్ లో వికలాంగుల దినోత్సవం సందర్భంగా మల్టిపర్పస్ ఫంక్షన్ హాలులో జిహెచ్ఎంసి వారి ఆధ్వర్యంలో వికలాంగులకు సైకిళ్లను , చేయూత పరికరాలను , వికలాంగుల గ్రూపులకు వడ్డీలేని 10 లక్షల రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ వికలాంగులను గుర్తించి రెండు వందల పెన్షను నాలుగు వేలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది అన్ని అన్నారు నియోజక వర్గంలో వికలాంగులను దృష్టిలో పెట్టుకొని లక్ష రూపాయల విలువగల మోటారు వాహనాలను అందించామని గుర్తుచేశారు. జిహెచ్ఎంసి వారు అందించే త్రీ వీలర్ సైకిల్ వికలాంగులకు ఇబ్బందికరంగానే ఉంటాయని అధికారులు వీలైతే మోటార్ వాహనాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు .వీలైతే రాబోయే సంవత్సరం మరికొంతమంది వికలాంగులకు మోటార్ సైకిల్ ను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, శిరీష బాబురావు, మహేందర్, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నియోజక వర్గంలో బస్తీ దవాఖాన పరిశిలన:ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్పల్లి, డిసెంబర్ 3(మన వార్త ప్రతినిధి రమేష్)** కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బస్తీ దవాఖానాలలో ఆకస్మిక తనిఖీలను చేపట్టారు. దవాఖానాలలో రోగులను ఆసుపత్రి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా దవాఖాన డాక్టర్లతో మాట్లాడుతూ నెలవారీగా ఆసుపత్రికి వస్తున్న వారి సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యాలు బాగుండాలి అనే ఆకాంక్షతో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తే బస్తీ దవాఖానాలు సుస్థి పడేవిధంగా ఈ ప్రభుత్వం మరియు అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దవాఖానా లలో కనీసం బీపీ బిళ్ళలు ,షుగర్ బిళ్ళలు లేకుండా టెస్టులు చేయడానికి పరికరాలు లేకుండా దయనీయమైన పరిస్థితులలో బస్తీ దవాఖానాలలో ఉన్నాయన్నారు ప్రభుత్వమేమో సంవత్సర వేడుకలను జరుపుకుంటుందని ఏమి సాధించారని ప్రజలకు ఏమి చేశారని సంవత్సరంలోనే బస్తి దవాఖానాలు కి వచ్చేవారి సంఖ్య తగ్గడానికి కారణం ప్రభుత్వం నిర్లక్ష్యమేనని మండి పడ్డారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం వాళ్ల వైఖరిని మార్చుకొని ప్రజల కోసం పనిచేసే విధంగా ఉండాలని లేకపోతే టిఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాడుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ కార్పొరేటర్ సబిహ గౌసుద్దీన్,మాజీ కార్పొరేటర్ బాబురావు, గౌసుద్దిన్ అంబటి శ్రీనివాస్,సత్యనారాయణ, ప్రభాకర్ గౌడ్, జిల్లా గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు..



**దుండిగల్, డిసంబర్ 3(మన వార్త ప్రతినిధి రాజు)** దుండిగల్ మున్సిపాలిటీ నందు ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా "అర్బన్ డే" కార్యక్రమంలో దుండిగల్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ నుండి 2%ని% రన్ నిర్వహించడం జరిగింది, అదేవిధంగా మున్సిపల్ ఆఫీస్ నందు పారిశుధ్య సిబ్బందికి హెల్త్ క్యాంపు నిర్వహించి మందులు ఇవ్వటం జరిగింది, మధ్యాహ్నం పారిశుద్ధ్య సిబ్బంది అందరితోపాటు మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రావు పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి భోజనం చేశారు, అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా, స్వయం సహాయక బృందాలకు 3.42 కోట్ల రూపాయలు చెక్కును పంపిణీ చేయడం జరిగింది, అదేవిధంగా శానిటేషన్ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందిని గుర్తించి మంచిగా పని చేసిన వారికి బెస్ట్ వర్కర్ గ గుర్తించి కమిషనర్ సత్యనారాయణ రావు చేతుల మీదుగా శాలువా కప్పి సర్టిఫికేట్ తో సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే సత్యనారాయణ రావు , రెవెన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, మున్సిపల్ ఇంజనీర్ బి సురేందర్ నాయక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పి సాత్విక్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామచందర్, అంజయ్య, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ జవాన్లు, స్వయం సహాయక మహిళా గ్రూప్ సభ్యులు, మరియు పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా అరటిపండ్ల పంపిణీ చేసిన వికలాంగుడు ఓదెల నరేష్...




**వేములవాడ డిసెంబర్ 03 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వికలాంగుల దినోత్సవం సందర్భంగా వేములవాడలోని అనుబంధ దేవాలయమైన భీమేశ్వర ఆలయం ముందు వృద్ధులకు వికలాంగులకు మతిస్థిమితం లేని వాళ్లకు రెండు కాళ్లు లేని వాళ్లకు అరటిపండ్ల పంపిణీ చేసిన ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ ప్రతి సంవత్సరం వికలాంగుల దినోత్సవం సందర్భంగా తన వంతుగా మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నాడు . అలాగే 2016 నుండి అనేక రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నారు కరోనా టైం లో మాస్కులు చలికాలంలో దుప్పట్లు ఎండాకాలంలో వాటర్ బాటిల్స్ రకరకాల సేవా కార్యక్రమాలు చేస్తున్న ఓదెల నరేష్ ను పలువురు అభినందించారు. వికలాంగుడు ఓదెల నరేష్ డిగ్రీ ఐటిఐ వరకు చదువుకున్నాడు కానీ ఇంతవరకు ఎటువంటి ఉద్యోగం రాలేదు ఇప్పుడున్న పరిస్థితుల్లో కుటుంబాన్ని కూడా పోషించలేకపోతున్నాడు 30 సంవత్సరాల నుండి ఇల్లు లేక ఒక అద్దె ఇంట్లో నివాసిస్తున్నాడు వారి తల్లిదండ్రులు కూడా వృద్ధులు పనిచేయని స్థితిలో ఉన్నారు . 2011 నుండి అనేక రకాల పోటీ పరీక్షలు రాసిన కానీ ఏనాడు కూడా విజయం దక్కలేదని కన్నీరు మున్నీరు అయిపోయాడు. మంగళవారం రోజున వికలాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య మంత్రులు ఎమ్మెల్యేలు ఈ వికలాంగుడిని గుర్తించి ఏదైనా చిన్నపాటి ఉద్యోగం కల్పించాలని పత్రిక ముఖంగా కోరుతున్నాడు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం...



**ఇల్లంతకుంట డిసెంబర్: 03 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతగిరి,సోమారంపేట గ్రామాలలో ఆకస్మికంగా మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి సహాయాలు అందజేసిన బి.టి.ఆర్.ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతి రెడ్డి,ఆర్థిక సహాయాన్ని అందించారు. సోమారంపేట.గ్రామంలో దుద్దెడ నరేందర్,ఆక్సిడెంట్ లో మరణించగా వారి కుటుంబ సభ్యులను చిన్నారులను ఓదార్చి 5000 ఐదు వేల రూపాయలు సహాయం అందించారు. మండలంలోని పలు గ్రామాల్లో గాలిపెల్లి గ్రామంలో బుర్ర కనుకయ్య,అనంతగిరి గ్రామంలో ఇల్లందుల బాలయ్య,వీరు అకస్మాత్తుగా చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,50 %ఎస్త్ర% బియ్యం బస్తాలను బి టి ఆర్ ఫౌండేషన్ ద్వారా సహాయాలు అందజేసిన బెంద్రం తిరుపతి రెడ్డి,ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ. పేదలకు ఏ కష్టం వచ్చినా మేము అండగా ఉంటామన్నారు. ఈ సహాయ సేవాలలో ఫౌండేషన్ సేవా ప్రతినిధులు అంబటి ప్రసాద్ రెడ్డి,ముత్యం అల్లేపు అభి,పందుగు రాజు,అల్లేపు శ్రీనివాస్,తిప్పరపు కిషన్,మేఖ శ్రీనివాస్,దుద్దెడ రాజు,దుద్దెడ యాదగౌడ్,దుద్దేడ భారత్,నాలువల ఓదయ్య,సంకటి మల్లయ్య,వుమ్మెంతల లక్ష్మారెడ్డి,కుంటాల అశోక్,గొట్టం బాలరాజు,గజ్జల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న గోశాలకు వరిగడ్డి వితరణ.....



**వేములవాడ డిసెంబర్ 03 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలకు పట్టణానికి చెందిన నామాల బాబు 43 కట్టలు, 1000 కేజీల వరిగడ్డిని ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గోశాల అధికారులు సిబ్బంది ఉన్నారు.

## వేములవాడ ప్రైవేట్ స్కూల్ యాజమాన్య ఆత్మీయ సమ్మేళనం



**వేములవాడ డిసెంబర్ 03 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ ప్రైవేట్ స్కూల్ యాజమాన్య ఆత్మీయ సమ్మేళనం హరిమల ఫంక్షన్ హాల్ లో జరపడం జరిగింది ఈ కార్యక్రమంలో వేములవాడ లోని అన్ని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు, ప్రైవేట్ టీచర్స్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబడుతున్న యాదగిరి శేఖర్ రావు పాల్గొని తమకు మద్దతు తెలపాలని ప్రైవేట్ టీచర్స్ యాజమాన్యాన్ని, ప్రైవేట్ టీచర్స్ ని కోరారు. అదేవిధంగా తనను ఎమ్మెల్సీగాగెలిపించుకుంటే ప్రైవేట్ స్కూల్స్ టీచర్ సమస్యల్ని పరిష్కరిస్తానని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యానికి మద్దతుగా నిలబడతానని, అన్ని సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేస్తాననిపేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు, జిల్లా ట్రస్మా అధ్యక్షులు, కార్యదర్శులు, అన్ని ప్రైవేట్ స్కూల్స్ టీచర్స్ పాల్గొన్నారు


## అంబేద్కర్ విగ్రహం వద్ద జై తెలంగాణ మాల మహానాడు




**గంభీరావుపేట డిసెంబర్ 3 మన వార్త ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ నిన్నటి రోజున కృష్ణ మాదిగ మాలలపై విషం కక్కుతున్న మాలలను మనువాదులు అంటూ మాట్లాడడం సరైనది కాదు వివేక్ వెంకటస్వామి పై అనుచిత వాక్యాలు చేస్తూ మాట్లాడడం మాలలను సైకోలు అంటూ చిత్రీకరించడం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటం అనేది ఒక వివేక్ ఉద్యమం కాదు దేశంలోని మాలల అందరి ఉద్యమం మందకృష్ణ మనువాదుల పార్టీ కాళ్ళు మొక్కుకుంటూ రాజ్యాంగం మారుస్తన్న పార్టీల వద్దకు వెళ్లి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసుకుంటూ మనువాదుల చేతిలో కీలుబొమ్మల మారిన మందకృష్ణ మాదిగ ఖబర్దార్ రిజర్వేషన్ ఎత్తివేయాలని బిజెపి చూస్తుంటే బిజెపికి వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం అన్నారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేంద్ర జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ మాలలు ఢిల్లీ కేంద్రంలో ఉవ్వెత్తున ఉద్యమం చేస్తారని మందకృష్ణ మాదిగకు సవాల్ విసురుతు మాల మాదిగల మధ్య చిచ్చు పెడుతూ అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్ కోసం పోరాడలి తప్ప మనువాదుల పార్టీతో చేతులు కలుపుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడుతున్నారు . మాదిగలు నిన్ను వ్యతిరేకిస్తున్నారు.చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పై అనుచిత వాక్యాలు చేస్తే ఊరుకోమని డిమాండ్ చేస్తున్నా ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రెడ్డిమల్ల రాజనర్స్ నల్లరాజ్ కుమార్ మండల అధ్యక్షులు లక్కం బాబు తోడేటి సుదర్శన్ దోసల కార్తిక్ టేకుమల్ల రాజు దోసల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన శ్రీకాంతాచారి ప్రాణత్యాగం




**-బిఆర్ఎస్వి కె.యు శాఖ ఇంచార్జి జెట్టి రాజేందర్....**

**హానుమకొండ డిసెంబర్ 3(మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**:తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ అరెస్టును చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడవడం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపిందని ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ఆయన అమరత్వాన్ని కొనియాడుతూ బిఆర్ఎస్వి కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో మొదటి గెట్ వద్ద క్యాంపస్ ఇంచార్జి జెట్టి రాజేందర్ అధ్యక్షతన ఘనంగా శ్రీకాంతచారి చిత్ర పటానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బిఆర్ఎస్వి రాష్ట్ర సీనియర్ నాయకులు డా. పాలమాకుల కొమురయ్య పాల్గొని చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఆయన ప్రాణ త్యాగం చాలా గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ ఆరూరి రంజిత్, రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్, కందికొండ తిరుపతి, కొనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్ కుమార్, రోహిత్, సిద్దు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆశా వర్కర్ల వినతి



**గంభీరావుపేట డిసెంబర్ 3 మన వార్త ప్రతినిధి**

పెండింగ్ బిల్లు లు చెల్లించాలని కోరుతూ మండల ఆశా వర్కర్లు మంగళవారము వినతి పత్రం అందజేశారు. గతంలో నిర్వహించిన వివిధ సర్వేలకు సంబంధించి పెండింగ్ బిల్లులు రావాల్సి ఉందని గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేసి వినతిపత్రాన్ని హెల్త్ సూపర్వైజర్ సీతమ్మకు వినతిపత్రాన్ని అందజేశారు. మండల ఆశా వర్కర్ల అధ్యక్షురాలు భారతి ఆధ్వర్యంలో 35 మంది ఆశా వర్కర్లు వినతి పత్రాన్ని సమర్పించారు.

## ఆరుగురు సెల్ టవర్ బ్యాటరీ నిందితులను అరెస్టు చేసిన గజ్వేల్ పోలీసులు




**–23 సెల్ టవర్స్ బాటరీ స్వాధీనం**

**గజ్వేల్ డిసెంబర్ 03 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** ఆరుగురు సెల్ టవర్ బ్యాటరీ నిందితులను అరెస్టు చేసిన గజ్వేల్ పోలీసులు మొత్తం 11 కేసులలో జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించడం జరిగింది గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి కేసుల వివరాలు తెలియపరుస్తూ గజ్వేల్ పోలీస్ అధికారులు నిఘా పెట్టి టెక్నాలజీతో చాకచక్యంగా సెల్ టవర్ బాటరీ దొంగతనం నిందితులను పట్టుకున్నారు. వీరు సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, కుకునూరుపల్లి, ములుగు, పోలీస్ స్టేషన్స్ మెదక్ జిల్లాలోని చేగుంట, శివంపేట్, మనోహరాబాద్, పోలీస్ స్టేషన్స్ సైబరాబాద్ లోని షామీర్పేట్ శంషాబాద్ పోలీస్ స్టేషన్స్ మొత్తం 11 కేసులలో జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించడం జరిగింది. కేసు వివరాలు తెలియపరుస్తూ బదావత్ కృష్ణ మరియు అతని కొడుకు అఖిల్ హైదరాబాద్ లోనే ఉండగా గత నాలుగు నెలల క్రితం అతని బంధువులగు రమేష్, శంకర్, సతీష్ లు హైదరాబాద్ కు పని నిమిత్తం రాగా వారితో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యం తో గతంలో టవర్ లకు సంబందించిన బ్యాటరీ లను టవర్ ల దగ్గరకు ట్రాన్స్పోర్ట్ చేసేవాడు, అట్టి టవర్ లు ఎవరు లేని ప్రదేశంలో ఉంటాయి. అట్టి బ్యాటరీ లను సులబంగా దొంగిలించవచ్చు అని వారికి తెలిపినాడు. అదే విదంగా కృష్ణ మరియు అతని కొడుకు అఖిల్ వారి బంధువులగు రమేష్, శంకర్, సతీష్ లు కలిసి కొందరు కొందరిగా, గజ్వేల్, కుకునూరుపల్లి, ములుగు, మనోహరాబాద్, షామీర్పేట్, శివంపేట్, శంషాబాద్ మరియు చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు చేసి దానిని దానిని దుద్దెద లింగం స్క్రాప్ షాప్ తుర్కపల్లి నందు అమ్మినారు. చాకచక్యంగా సెల్ టవర్ బాటరీ దొంగతనం నిందితులను పట్టుకున్న గజ్వేల్ ఇన్స్పెక్టర్లు సైదా, చెట్టిక్రింద ముత్యం రాజు అడిషనల్ ఇన్స్పెక్టర్, %వీ%. యాదగిరి రెడ్డి ఎస్సై ఆఫ్ పోలీస్ మరియు %కూా×% యాదగిరి, నవీన్ కుమార్, రవి, నరేందర్ మరియు వెంకటేష్ లను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, అభినందించారు. త్వరలో రివార్డ్ అందజేయడం జరుగుతుందని తెలిపారు

## కాంగ్రెస్ వైఫల్యాలపై బీ జేపీ చార్జ్ షీట్



**గజ్వేల్ డిసెంబర్ 03(మన వార్త ప్రతినిధి జీ మురళి)** గత పది ఏండ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి చేసిన అవినీతిపై నిత్యం పోరాటం చేస్తూ కెసిఆర్ ను గద్దె దించే వరకు భాజపా పోరాటం చేసిందని బిజెపి రాష్ట్ర నాయకులు నందన్ గౌడ్ అన్నారు. గజ్వేల్ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు య గత పది ఏండ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి చేసిన అవినీతిపై నిత్యం పోరాటం చేస్తూ కెసిఆర్ ను గద్దె దించే వరకు భాజపా పోరాటం చేసిందని బిజెపి రాష్ట్ర నాయకులు నందన్ గౌడ్ అన్నారు. గజ్వేల్ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాంగ్రెస్ ఏడాది పాలనలో అమలు కానీ హామీలపై గజ్వేల్ బిజెపి పోరాటం చేస్తుందని 6 గ్యారంటీలు 66 అబద్ధాలు పేరుతో దగా కోరు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాల గురించి ప్రజలను వివరిస్తామని అన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో బాజాప పోరాటం వల్లే ఈటల రాజేందర్ కు 66 వేల ఓట్ల మెజార్టీ దక్కిందని ఆయన అన్నారు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలమైనా ఏ ఒక్క గ్యారంటీ పథకం కూడా అమలు చేయక ప్రజలను వంచిందని ఆయన ఆరోపించారు గత పాలనలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కోట్ల రూపాయల అవినీతిని భాజపా బట్ట బయలు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ,ఎరుపుల వెంకటరమణ ఎల్లురామిరెడ్డి సింగం సత్తన్న కుడిక్యాల రాములు బండారు మహేష్ ఎలకంటి సురేష్ వివిధ మండలాల అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ పంజాల అశోక్ గౌడు ,బిజెపి మండల ఉపాధ్యక్షులు బార్ అరవింద్,రామ్ రెడ్డి నీల సత్యం ఐలయ్య యాదవ్ సంపత్ రెడ్డి చారి నత్తి శివకుమార్ నాయని సందీప్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పదవి కోసం మాదిగల మీద విషం కక్కుతున్న వివేక్ వెంకటస్వామి...




**-మాదిగ హక్కుల దండోరా ఎం. హెచ్.డి...**

**మంచిర్యాల, డిసెంబర్ 3(మనవార్త )**

మంచిర్యాల జిల్లా నస్పూర్ ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాదిగ అధ్యక్షతన నిర్వహించిన పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ మరియు రాష్ట్ర అధ్యక్షులు కొంగర శంకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ మొన్న డిసెంబర్ 1వ తేదీన హైదరాబాద్ లో జరిగిన మాలల సింహగర్జన సభ కేవలం చెన్నూరు ఎంమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కి మంత్రి పదవి కోసమే తప్ప మాలల ఆత్మగౌరవ సభ కాదునీ మంత్రి పదవి కోసం మాదిగ 30 ఏండ్ల వర్గీకరణ ఉద్యమ పోరాటం,మాదిగ అమరుల త్యాగం ఫలితమే ఎస్ సీ ఏబీసీడీ వర్గీకరణ, కేవలం నీ మంత్రి పదవి కోసం మా మాదిగల మీద ఇంత విషం కక్కుతున్న చెన్నూరు ఎంమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.డిసెంబర్ 1- 1999 వ సంవత్సములో అప్పటి రాష్ట్రపతి కేఆర్ నారాయన్ ఆర్డినెన్సు ఇవ్వడం వల్లనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్గీకరణ అమలు చేయడం వలన మా మాదిగ బిడ్డలకు 22వేల ఉద్యోగాలు వచ్చాయి.అప్పుడు మీ ఉద్యమాలు. గర్జనలు ఏమయ్యాయి అని అడుగుతున్నాము అన్నారు.రాష్ట్ర ప్రభుత్వాలు మాకు మద్దతుగా ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వం మాకు మద్దతుగా ఉంది. రాష్ట్ర పతి మాకు మద్దతుగా ఉన్నారు. ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం మాకు అనుకూలంగా సమాజం మొత్తం మాకు మద్దతుగా ఉన్నాయి. ఎస్ సీ 59 ఉపకులల్లో కేవలం ఒక్క మాల కులం తప్ప ఏ ఉపకులం కూడా వర్గీకరణ వ్యతిరేకించడం లేదు ఎందుకంటే వర్గీకరణ న్యాయమైందని అన్నారు. ముఖ్యంగా గడ్డం వివేక్ వెంకటస్వామి కేవలం తన మంత్రి పదవి కోసమే ఈ కృత్రిమ ఉద్యమాన్ని సృష్టించి మా మాదిగల మీద విషం కక్కుతున్నాడు అన్నారు. రానున్న రోజుల్లో మా మాదిగ ఉపకులలను 57 ఐక్యం చేసి నీకు నీ కుటుంబానికి ఎలా బుద్ధి చెప్పాలో అలా బుద్ధి చెపుతామని మా మాదిగ హక్కుల దండోరా ఎం హెచ్ డి హెచ్చరిస్తున్నము.ఈ కార్యక్రమంలో లో గుగ్గిళ్ల అర్జున్ మాదిగ(కర్ణా)ఎం ఎస్ యూ ఓయూ ,కోళ్ల రమేష్,ఆర్మిళ్ల దుర్గయ్య మాదిగ,కంపెల్లి రాజం మాదిగ,ఆకునూరి రాజకుమర్ మాదిగ,ఇదిగిరాల ప్రసాద్ మాదిగ అరేపెల్లి రమేష్ మాదిగ,తుంగపిండి వెంకటేష్ మాదిగ,కల్లెపల్లి నవీన్ మాదిగ,భోగే రాజయ్య మాదిగ,అంబలా మచ్చయ్య మాదిగ,అంబలా రాజేశం మాదిగ,సుంకే ఇల్లయ్య మాదిగ,గద్దల కుమార్ మాదిగ,సంపత్ మాదిగ,గోవింద్ మోచే,సంగె సారయ్య మాదిగ,మంద రజినీకాంత్ మాదిగ,చోపాదండి శ్రీను మాదిగ,రమేష్ మాదిగ,అరేపెల్లి సతీష్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## కోనరావుపేట, రుద్రంగి మండలాలకు అంబులెన్సులు ప్రారంభించిన ఆది శ్రీనివాస్....




**వేములవాడ డిసెంబర్ 03 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవల్లో పాల్గొని ఇటీవల నూతనంగా రుద్రంగి కోనరావుపేట మండలాలకు మంజూరు అయిన అంబులెన్సను జెండా ఊపి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు.ప్రభుత్వ విప్ కామెంట్స్ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు వేములవాడ సిరిసిల్ల మున్సిపాలిటీలో పండగ వాతావరణం ర్యాలీ చేపట్టడం జరిగింది.మున్సిపాలిటీలో పనిచేసే సిబ్బందికి హెల్త్ మెగా హెల్త్ క్యాంపు ఏరియా ఆసుపత్రిలో నిర్వహించి అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం జరిగింది.రుద్రంగి కోనరావుపేట మండలాలకు మంజూరు అయిన అంబులెన్సను నేడు ప్రారంభించడం జరిగింది.గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంబులెన్స్ లను ప్రారంభించడం జరిగింది.గత నెల 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పట్టణంలో 1000 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళల ముందుకు వెళ్తున్నాం.76 కోట్ల ద్వారా రాజన్న భక్తులు ఎంతగానో ఎదురుచూసే ఆలయ విస్తరణకు భూమి పూజ నిర్వహించ %47 కోట్లతో రోడ్డు వెడల్పు, తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణానికి ఆరు కోట్లు నిర్వాసితులకు ఇచ్చి పనులు ప్రారంభించడం జరుగుతుంది.3 కోట్లతోగుడి చెరువు మూలవాగులలో మురికి నీరు కలవకుండా నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షల వరకు పెంపు,200 యూనిట్లకు ఉచిత కరెంటు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగింది.వైద్య చికిత్స అందించడానికి ఎల్ఓసి లను కూడా మంజూరు చేయడం జరుగుతుంది.ఇప్పటికే 50 కోట్లు తో యారన్ డిపో మంజూరు,ఏరియా ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ సేవలు ప్రారంభించబోతున్నాం.మన ప్రాంతంలో ప్రజా అవసరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తీర్చే బాధ్యత తీసుకున్న.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే జిల్లా ప్రజలు కోరుకున్నది మంజూరు రూపంలో 90% పూర్తి చేసాం.. త్వరలోనే వాటిని ప్రారంభించుకోబోతున్నము.విద్యార్థులకు మెరుగైన విద్య అందించేలా మేడిపల్లి మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేయించడం జరిగింది.నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు మన ప్రాంతంలో అనేక సబ్స్టేషన్లు మంజూరు చేయించడం జరిగింది.

## అమ్మ పేరుతో ఒక మొక్కను నాటండి...




**ఇల్లంతకుంట డిసెంబర్: 03 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ముస్కాన్ పేట గ్రామంలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో,"ఏక్ పెడ్ మా కె నామ్" కార్యక్రమంలో మొక్కలు నాటడం జరిగింది.జ్యోతి మహిళా స్వశక్తి సంగం సభ్యులు మామిడి రజిని మాట్లాడుతూ.ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలి అని ఆ మొక్కను అమ్మని చూసుకున్నట్టుగా జాగ్రత్తగా చూసుకోవాలని,ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన కొత్త ప్రచారం ఉద్దేశం.ఈ ప్రచార కార్యక్రమానికి ఆయన హిందీలో "ఏక్ పెడ్ మాకే నామ్" అనే పేరు పెట్టారు.నరేంద్ర మోడీ మొదటిసారి ప్రధాని అయినప్పుడు స్వచ్ఛభారత్ అనే ప్రచారాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే అని ఇప్పుడు మూడోసారి ప్రధాని అయ్యాక ప్రారంభించిన ప్రచార కార్యక్రమం "ఏక్ పెడ్ మా కే నామ్" మరి మీరు కూడా మొక్కలు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో తోడ్పడుతుందనీ అన్నారు.ప్రతి ఒక్కరూ వాళ్ళ తల్లిదండ్రుల పేర్ల మీద మరియు వాళ్లకు ఇష్టమైన వ్యక్తుల పేర్ల మీద మొక్కలు నాటి వాటిని సంరక్షణగా చూసుకుంటే చెట్లు మొక్కలు పర్యావరణ నుంచి మనల్ని కాపాడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు,దివ్య,రజిని,మౌనిక, అనూష,విద్యార్థినీ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ..



**-మహిళా సంఘ సభ్యులకు చెక్కు పంపిణీ...**

**-మునిసిపల్ కార్మికులకు సన్మానం..**

**జమ్మికుంట, డిసెంబర్ 03( మన వార్త):**

ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా అర్బన్ డే కార్యక్రమం సందర్భంగా జమ్మికుంట మునిసిపాలిటి అధ్వర్యంలో మంగళవారం ర్యాలి నిర్వహించారు. మునిసిపల్ చైర్మెన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మునిసిపల్ కమీషనర్ మొహమ్మద్ ఆయాజ్ లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పాత మునిసిపల్ కార్యాలయం నుండి సుమారు 650 మంది సంఘ సభ్యులు, మునిసిపల్ సిబ్బందితో కలిసి పట్టణ పురవీదుల గుండా స్థానిక సువర్ణ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలి నిర్వహించారు. అనంతరం మహిళా సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి, వారిని అభినందించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిదిగా హాజరైన రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ పి శ్రీధర్, మునిసిపల్ చైర్మెన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మునిసిపల్ కమీషనర్ అయాజ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో 139 మునిసిపాలిటిలలో ఎక్కడ చేయలేని కార్యక్రమాలు పారిశుధ్య కార్మికులకు ఇన్సూరెన్స్, ఈ ఎస్ ఐ కార్డుల పంపిణి, ఇద్దరు వార్డ్ ఆఫీసర్లకు, సానిటరీ ఇన్స్ పెక్టర్ సదానందం, కంప్యూటర్ ఆపరేటర్ కుమార్, ఇద్దరు బిల్ కల్లెక్టర్లకు, టౌన్ ప్లానింగ్ చైన్మెన్, ఇద్దరు అటెండర్లకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మెన్ దేశిని స్వప్న కోటి, మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ నరేష్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డీ , హెల్త్ అసిస్టంట్ మహేష్, సీనియర్ అస్సిస్టంట్ భాస్కర్, వాణి, ఇంచార్జ్ టి.ఎం.సి. మానస, ఎన్విరాన్మేంట్ ఇంజనీర్ శ్రీకాంత్, మునిసిపల్ కౌన్సిలేర్లు, సిఎల్ అర్పిలు, అర్పిలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, జవాన్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రాయికల్ లో భగవద్గీత శిక్షణ తరగతులు



**జగిత్యాల ,డిసెంబర్ 3 (మన వార్త ప్రతినిధి సాకేత)**

జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలం ఆలూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జగిత్యాలకు చెందిన టి టి డి ధర్మ ప్రచార పరిషత్ జగిత్యాల ఇంచార్జ్ ఆకుబత్తిని గౌరి శ్రీనివాస్, గీతా సత్సంగ్ ప్రతినిధి, భగవద్గీత శిక్షకులు గుడికందుల వెంకన్న, గీతా సత్సంగ్ ప్రతినిధి సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం,గీతా సత్సంగ్ ప్రతినిధి చెట్ల మహేష్,భగవద్గీత శిక్షణ తరగతులు ప్రారంభించారు.ఈ శిక్షణ తరగతులు తొమ్మిది రోజులపాటు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండలోజు ఉదయ భాస్కర్, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## నాలుగు ద్విచక్రవాహనాలకు నిప్పు పెట్టిన వ్యక్తి అరెస్టు



**రాజన్న సిరిసిల్ల డిసెంబర్ 03 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

తేదీ 2-12-2024 రోజున తెల్లవారుజామున అందాదా ఒంటిగంట సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు సిరిసిల్ల పట్టణంలోని పెద్దూర్ డబుల్ బెడ్ రూమ్ హౌసేస్ బ్లాక్ నెంబర్ 33 ముందు పార్కు చేసినటువంటి నాలుగు మోటర్ సైకిల్స్ ను గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి కాలబెట్టినారని అంకం సందీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది. కేసు నమోదైన రెండు గంటల వ్యవధిలోని సీసీ కెమెరాల సహాయంతో మరియు హ్యూమన్ ఇంటలిజెన్స్ ఉపయోగించి నిందితుల్ని పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ చేయడమైనది.నిందితుని వివరములు: ఆకారం బాలయ్య, తండ్రి: మల్లయ్య, కులం: మాల, నివాసం: డబుల్ బెడ్ రూమ్ హౌసెస్ పెద్దూర్ సిరిసిల్ల.

## అవకాశం ఉన్నా ఆసుపత్రిని తరలించ లేని చేతగాని ఎమ్మెల్యే



**-ఏ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి..**

**కూకట్పల్లి, డిసెంబర్ 3(మన వార్త ప్రతినిధి)**

ఇప్పుడు బస్తీ దవాఖానాలో వసతులు, మందుల గురించి మాట్లాడుతున్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ లో గత పది సంవత్సరాలుగా లక్షల రూపాయలు కిరాయి కట్టుకుంటూ నేటికీ అద్దె భవనంలో నడుస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పక్కనే ఉన్న మోడల్ మార్కెట్ భవనంలోకి తరలించాలన్న సోయి లేకుండా, దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా, ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నాడని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గతంలో జరిగిన జిహెచ్ఎంసి కార్పొరేటర్ ఎన్నికల కంటే ముందు మోడల్ మార్కెట్ భవనంలోకి ఓల్డ్ బోయిన్పల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తరలిస్తామని స్థానిక ప్రజలకు మాయమాటలు చెప్పిన కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఎన్నికల సమయంలో ప్రైవేటు భవనంలో నుండి ఆసుపత్రిని తరలిస్తామని మోసపూరితమైన మాటలు చెప్పి ఓట్లను దండుకున్నాడని తీవ్రంగా విమర్శించారు. ఈరోజు కొత్తగా బస్తీ దవాఖానాల్లో హంగామా చేస్తూ మందులు, వసతులు లేవు అంటూ బస్తీ దవాఖానాలో పని చేస్తున్న ఆశ వర్కర్లను "నెల నెలకు జీతాలు తీసుకోవాలి కంపల్సరిగా, పని లేకపోతే సప్పుడు చెయ్యకుండా ఇండ్లలో కూర్చోవాలి...కానీ ఇలా మీరు ఏమీ పని చేయకుండా నెల నెల ఇలా జీతాలు తీసుకోవడానికి వస్తున్నారు" అంటూ హీనంగా మాట్లాడిన కూకట్పల్లి ఎమ్మెల్యేకు ఇది తగునా. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేదు, ఎమ్మెల్యేగా నువ్వు ఆడిందే ఆట పాడింది పాటగా నడిచింది, అప్పుడు అధికారం నీ చేతుల్లో ఉంది, అధికారులంతా మీ మాటకు జవదాటారు, ఒక ఆసుపత్రిని ఒక భవనంలోకి తరలించలేకపోయావు, నీకు ఎందుకు చేతకాలేదని తీవ్రంగా విమర్శించారు. ఒక ఎమ్మెల్యేకె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరో భవనంలోకి తరలించడం సాధ్యపడకపోతే, ఆసుపత్రిలో చిన్న చిన్న మందు బిళ్ళలు సరఫరాలో ఆలస్యం జరిగి దొరకపో దొరకపోవడాన్ని ఎమ్మెల్యే భూతద్దంలో పెట్టి చూడటం హాస్యాస్పదాన్ని కలిగిస్తుందని తీవ్రంగా విమర్శించారు.

## జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం కేటాయించేలా కృషి చేస్తాం



**-మానేరు రివర్ ఫ్రంట్ కు జగవతిరావు పేరు పెట్టేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడుతాం..**

**-వినతి పత్రాలు అందజేసిన వెలిచాల సాధన సమితి ప్రతినిధులు..**

**కరీంనగర్ డిసెంబర్ 03 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

పీపుల్స్ లీడర్, గొప్ప నేత కరీంనగర్ టైగర్, మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ వెలిచాల జగపతిరావు చేసిన సేవలను ప్రజలు స్మరించుకునేలా కరీంనగర్లో ఆయన విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించేందుకు ప్రత్యేక కృషి చేస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారు. కరీంనగర్లో మానేరు రివర్ ఫ్రంట్ కు జగపతిరావు పేరు పెట్టాలని, అదేవిధంగా ఆయన విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం ధర్మపురి, పెద్దపల్లి, కరీంనగర్లో ఎమ్మెల్యేలు లక్ష్మణ్ కుమార్, విజయ రమణారావు, మేడిపల్లి సత్యంకు వెలిచాల సాధన సమితి ప్రతినిధులు వినతి పత్రాలు అందజేశారు. అలాగే హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితెల ప్రణవ్ బాబుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు లక్ష్మణ్ కుమార్, విజయ రమణారావు, మేడిపల్లి సత్యం మాట్లాడుతూ జగపతి రావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు కరీంనగర్లో 20 గుంటల స్థలం కేటాయించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా కరీంనగర్లోని మానేరు రివర్ ఫ్రంట్ కు జగపతిరావు పేరు పెట్టేలా కృషి చేస్తామని, దీనిపై ముఖ్యమంత్రి మంత్రులతో చర్చిస్తామని తెలిపారు. వారి అనుమతి తీసుకొని మానేరు రివర్ ఫ్రంట్ కు జగపతిరావు పేరు పెట్టేలా చూస్తామని పేర్కొన్నారు. ఈ రెండు అంశాలు అమలయ్యేలా ప్రత్యేక చొరవ చూపుతామని చెప్పారు. జగపతిరావు అంటే తమకు ఎంతో ప్రేమ అభిమానమని, కాంగ్రెస్ పార్టీలో ఎంతో మందిని నేతలుగా తీర్చిదిద్దిన ఘనత జగపతిరావుకే దక్కుతుందని పేర్కొన్నారు. జగపతిరావు వేలాది మందికి పేదలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి రికార్డు సృష్టించారని తెలిపారు. ఈ తరం యువతకు జగపతిరావు మార్గదర్శకంగా నిలుస్తారని, ఆయన అనుసరించిన మార్గం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో జగపతిరావు చేపట్టిన అభివృద్ధిని ప్రజలు ఇప్పటికీ మర్చి పోలేకపోతున్నారని, జగపతిరావు పేరు చిరకాలం ప్రజల మదిలోనే ఉన్నదని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. అంతటి ఘనత వహించిన జగపతిరావుకు సముచిత గౌరవం దక్కేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో పట్టుదలతో ముందుకు వెళ్తామని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

## ద్విచక్రవాహనాలకు సైలెన్సర్లు మార్చిన, వాహనాలకు సైరన్లు ఏర్పాటు చేసిన కేసుల తప్పవు



**-అధిక శబ్దం చేసే 72 ద్విచక్ర వాహన సైలెన్సర్లు , నిబంధనలకు విరుద్ధంగా ఏర్పటు చేసిన 03 పోలీస్ సైరన్లు ధ్వంసం....**

**రాజన్న సిరిసిల్ల డిసెంబర్ 03 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లు మార్పు చేసిన,వాహనాలకు నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ సైరన్లు అమర్చిన చట్ట రీత్యా చర్యలు తీసుకోబడుతాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ హెచ్చరించారు.జిల్లాలో రెండు నెలల వ్యవధిలో నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటుపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 72 ద్విచక్ర వాహన సైలెన్సర్లను మరియు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు ఏర్పాటు చేసిన 03 పోలీస్ సైరన్లను గుర్తించి మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో మంగళవారం రోజున సిరిసిల్ల పట్టణ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధ్వంసం చేసారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరీత్యా నేరమని,శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించుకోవాలని,ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నా వాహనాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వాహణలకు సైలెన్సర్ మార్పు చేసి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నా వారి సమాచారం సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్.ఐ 8712656441 , వేములవాడ ట్రాఫిక్ ఎస్.ఐ 8712656440 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ రమేష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇదెక్కడి న్యాయం..




**కరీంనగర్,డిసెంబర్03( మన వార్త ప్రతినిధి):**

గత టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల చెలగాటం ఆడటమె కాకుండా స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఇవ్వకుండా మండుటెండలో మంత్రులు వస్తున్న సమయంలో విద్యార్థులతో నృత్యాలు చేపిస్తూ తాగడానికి కూడా మంచినీళ్లు ఇవ్వకుండా ఎండలో నిలబెట్టారు. అని సమాచార హక్కు విజ్ఞాన సమితి రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కొందరు రాజకీయ నాయకులతో సంబంధం ఉన్న వ్యక్తులు మంత్రుల మెప్పు పొందేటందుకు స్కూల్ సమయంలో విద్యార్థులను తీసుకువచ్చి ప్లాకార్డులు ఇచ్చి మంత్రులు వచ్చేవరకు ఎండలో నిలబెట్టేవారు.దీనికి వారి దగ్గర సమాధానం ఉండదు.వారు చేసింది న్యాయం అని అన్నారు.అప్పటి ఐటీ శాఖ మంత్రి తనయుడు విద్యార్థులతో నృత్యాలు చేయించిన విషయం మీ అందరికీ తెలుసు,కానీ ఒక్కరు కూడా మాట్లాడలేదని అన్నారు.మేము ప్రశ్నిస్తే కేసులు పెట్టే వారు అని చెప్పారు.నాలుగు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ఊకంటి నరేందర్ రెడ్డి డిసెంబర్ ఒకటవ తేదీ ఆదివారం రోజున బైక్ ర్యాలీ మరియు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తే పిల్లలు తమ తల్లిదండ్రులతో ఇష్టపూర్వకంగా వచ్చి నృత్యాలు చేస్తే టిఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్లు పెట్టి పిల్లలను వాడుకుంటున్నారని డిఇఓ కు కంప్లైంట్ చేయడం విడ్డూరమని పేర్కొన్నారు.వెంటనే మీరు స్పందించి ఆల్ఫోర్స్ అధినేత డాక్టర్ ఊకంటి నరేందర్ రెడ్డి కి క్షమాపణ చెప్పాలని ఆర్టిఐ (సమాచార హక్కు విజ్ఞాన సమితి) రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు.

# పోలీస్ స్టేషన్ ను సిపి ఆకస్మిక తనిఖీ..



**జమ్మికుంట,డిసెంబర్03( మన వార్త):**
జమ్మికుంటలోని పట్టణ పోలీస్ స్టేషన్ ను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి,ట్రైనీ ఐ.పి.ఎస్. వసుంధర యాదవ్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లోని సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించిన విధులు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్లోని రికార్డులను పరిశీలించారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు.నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వరంగంటి రవి, ఎస్సై ఆరోగ్యం, ఏ ఎస్సై, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# రామస్వామి పార్థివ దేహానికి ఎమ్మెల్యే నివాళి..



**జమ్మికుంట,డిసెంబర్ 03( మన వార్త):**
మాజీ ఎంపీపీ యేబూషి రామస్వామి పార్థివ దేహానికి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు.హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి జమ్మికుంట పట్టణంలో మాజీ ఎంపీపీ మరియు విద్యోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు యేబూషి రామస్వామి అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోసారు. మృతుని కుటుంబసభ్యులను ఓదార్చి తన వారి ప్రగాఢ సహానుభూతిని వ్యక్తం చేశారు.రామస్వామి ప్రజాసేవలో అచంచలమైన కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, ఆయన మృతి అనేది అపూర్వ లోటు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైరల్ అవుతోన్న 'గేమ్ ఛేంజర్' మూవీ థర్డ్ సింగిల్

# అదిరిన రామ్ చరణ్, కైరా కెమిస్ట్రీ




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ టైటిల్ రోల్లో యాక్ట్ చేస్తోన్న బిగ్ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. భారీ అంచనాల మధ్య 2025లో రిలీజ్ అవుతున్న ఫస్ట్ పాన్ ఇండియా మూవీ ఇదే కావడం విశేషం.ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ భాషల్లో సంక్రాంతి కానుకగా జనవరి 10న రిలీజ్ కాబోతుంది. విడుదల తేదీ దగ్గరవుతున్న కొద్ది రామ్ చరణ్, కియారా అద్వానీ జోడీ మధ్య కెమిస్ట్రీని దర్శకుడు శంకర్ ఎంత గొప్పగా తెరకెక్కించారోనని ఫ్యాన్స్, ఆడియన్స్ ను ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు..తాజాగా ఈ సినిమా నుంచి విడుదల చేసిన 'నా నా హైరానా' అనే రొమాంటిక్ సాంగ్ విడుదలై సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తెలుగులో 'నా నా హైరానా'.. హిందీలో 'జానా హైరాన్ సా'.. తమిళంలో 'లై రానా' అంటూ మెలోడీ ఆఫ్ ది ఇయర్గా ఈ సాంగ్ అభిమానులతో పాటు ఆడియన్స్ ను ఫిదా చేయడం పక్కా అని చెప్పొచ్చు.ఈ సాంగ్ ను తెలుగులో రామజోగయ్యశాస్త్రి రాసారు. తమిళంలో వివేక్ రాయగా.. హిందీలో కౌశర్ మునీర్ రాశారు. ఈ పాటకు సంబంధించిన బీటీఎస్కు కూడా ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ పాటలో రామ్ చరణ్, కియారా అద్వానీ జోడీకి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఇది కదా శంకర్ నుంచి వచ్చే ఔట్ పుట్ అని చెప్పుకుంటున్నారు.ప్రేమలో ఉన్న హీరో హీరోయిన్లు ఒకరిపై ఒకరికి మనసులోని ప్రేమ భావాలు పదాల రూపంలో గ్లామరస్ గా కూర్చారు. మేకింగ్ విషయానికి వస్తే శంకర్ పాటలను అద్భుతంగా పిక్చరైజ్ చేయడంలో తాను తోపు అని మరోసారి ప్రూవ్ చేసుకున్నాడు. ఈ సాంగ్ ను న్యూజిలాండ్తో పాటు మన దేశంలో ఇప్పటి వరకు ఎవరూ చిత్రీకరించని విధంగా రెడ్ ఇన్ఫ్రా కెమెరాతో పిక్చరైజ్ చేసారు. ఒక్కో సీన్ ఒక్కో పెయింటింగ్లా విజువల్ బ్యూటీతో పాట మనసుని హాయి గొలపుతోంది. మళ్లీ మళ్లీ చూడాలనుకునేంత గొప్పగా పాటలోని ప్రతీ ఫ్రేమ్ ఉంది. ఇక మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఈ పాటను ఫ్యూజన్ మెలోడీ (వెస్ట్రన్, కర్ణాటిక్ కాంబో)గా ట్యూన్ చేయడం విశేషం. అలాగే బర్న్డ్ టోన్స్ను ఉపయోగించాడు. రెండు మోనో టోన్స్ను ఓ స్టీరియో సౌండ్గా మార్చి ఈ పాటలో మిక్స్ చేయడం విశేషం.

# గుండె వైద్య నిపుణులను నియమించాలని మంత్రికి వినతి..



**జమ్మికుంట, డిసెంబర్ 03( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట,హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె వైద్య నిపుణులను నియమించాలని ఆరోగ్య శాఖ మంత్రి కి సబ్బని వెంకట్ వినతి పత్రాన్ని అందజేశారు.హుజురాబాద్ నియోజకవర్గంలో విద్య, వైద్యం, ఉపాధి మీద తన గళం విప్పుతూ అనునిత్యం ప్రజా సమస్యల మీద స్పందిస్తూ తన కంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న సామాజిక కార్యకర్త సబ్బని వెంకట్ ఇటీవల జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వసతుల కల్పన, వైద్య నిపుణుల కొరత గురించి వాకబ్ చేసారు. నియోజకవర్గంలో గుండె వైద్య నిపుణుల కొరత, ఆవశ్యకత గురించి తెలుసుకుని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. తనతో ఉన్న సన్నిహిత్యం కారణంగా మంత్రి కూడా సానుకూలంగా స్పందించి త్వరలో అధికారులతో మాట్లాడి గుండె వైద్య నిపుణులను నియమిస్తానని హామీ ఇచ్చారని సబ్బని వెంకట్ తెలిపారు.

# మాజీ ఎంపీపీ ఏభూషి రామస్వామి కుటుంబానికి వోడితల ప్రణవ్ పరామర్శ..



**జమ్మికుంట, డిసెంబర్ 03( మన వార్త):**
మాజీ ఎంపీపీ ఏభూషి రామస్వామి కుటుంబానికి వోడితల ప్రణవ్ పరామర్శించారు.జమ్మికుంట పట్టణ మాజీ ఎంపీపీ,విద్యోదయ విద్యాసంస్థల అధినేత ఏభూషి రామస్వామి సోమవారం అనారోగ్య కారణంగా మృతి చెందగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మంగళవారం రోజున వారి నివాసానికి వెళ్లి రామస్వామి పార్థివ దేహానికి కాంగ్రెస్ నాయకుల తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజకీయాల్లో,విద్యా సంస్థల్లో ఆయన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు.ఈ ప్రాంత పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ముందుండేవారని అన్నారు. ప్రణవ్ తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట కలుపు నిర్వహణ గురించి విద్యార్థుల అవగాహన



**జమ్మికుంట డిసెంబర్ 03(మన వార్త ప్రతినిధి):**
మల్లారెడ్డి విశ్వవిద్యాలయ(వ్యవసాయ విద్యార్థులు)3 నెలల రూరల్ అవేర్నెస్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రామ్ లో భాగంగా మంగళవారం ఆబాది జమ్మికుంటలో రైతు(ఎగిత రవీందర్)పొలంలో వరి కలుపు నిర్వహణ గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూపచ్చి ఎరువుగా కలోట్రోపిస్ (కలోట్రోపిస్ గిగాంటియా)ని ఉపయోగించడం వల్ల కలుపు మొక్క మారిలియా క్వాడ్రిఫోలియా పెరుగుదలను తనిఖీ చేస్తుందని హెక్టారుకు 25 బుట్టలు కొబ్బరి పీచు పెరికార్ప్ వేయడం ద్వారా కలుపును కొంతవరకు నియంత్రిస్తుంది. ఇది కలుపు పెరుగుదలను నిరోధించే టానిన్ లాంటి పదార్థాలను విడుదల చేస్తుందన్నారు.భూమిని సిద్ధం చేస్తున్నప్పుడు, స్ట్రైక్నోస్ నక్స్-వోమికా (విష గింజ) యొక్క ఆకులు , చిన్న కొమ్మలను తెచ్చి వాటిని మట్టిలో కలపండం వల్ల అది కలుపు మొక్కలను అణిచివేసేందుకు సహాయపడుతుంది. విత్తడానికి ముందు, కలుపు విత్తనాలను వేరు చేయడానికి వరి విత్తనాలను జల్లెడ పట్టాలని.చాలా కలుపు గింజలు వరి గింజల కంటే చిన్నవి కాబట్టి, వాటిని జల్లెడలలో వడపోత చేయొచ్చు సాధారణ ఉప్పును ఉపయోగించి వరిలో కలుపు నివారణ. ప్రధాన కలుపు మొక్కలను నియంత్రించడానికి సాధారణ ఉప్పును నీటిలో కరిగించి వరి పొలాల్లో పిచికారీ చేస్తారు. కలుపు మొక్కలను నియంత్రించడంలో 60% ప్రభావితంగా పనిచేస్తుంది అని తెలిపారు.

# ఇలా చేశావేంటి పుష్పరాజ్..

## టికెట్లు బుక్ చేసుకున్నోళ్ల పరిస్థితేంటి ఇప్పుడు..




తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు పుష్ప-2 సినిమా ఒక్కటే ట్రెండింగ్ టాపిక్ అయింది. నలుగురు కుర్రాళ్లు పిచ్చాపాటిగా మాట్లాడుకునే విషయాల్లో పుష్ప-2 టాపిక్ లేకుండా ఉండటం లేదంటే నమ్మండి.ఇంత క్రేజ్ సొంతం చేసుకున్న పుష్ప-2 సినిమాను 3డీలో వీక్షించాలని ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకున్న ప్రేక్షకులకు ఇది చేదు వార్తేనని చెప్పక తప్పదు. ఎందుకంటే.. పుష్ప2 సినిమా 3డీ వెర్షన్ వర్క్ కంప్లీట్ అవ్వలేదని తెలిసింది. అందువల్ల.. పుష్ప2 3డీ వెర్షన్ రిలీజ్ పోస్ట్?పోన్ అయింది.? డిసెంబర్13న పుష్ప2 3డీ వెర్షన్ రిలీజ్ చేయాలని నిర్మాతలు డిసైడ్ అయినట్లు ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. అప్పటికి 3డీ ప్రింట్స్ రెడీ అవుతాయట. ఎగ్జిబిటర్స్?కు ఈ మేరకు పుష్ప2 టీం నుంచి సమాచారం అందినట్లు తెలిసింది.మరి 3డీలో పుష్ప.2 టికెట్స్ బుక్ చేసుకున్న వాళ్ల పరిస్థితి ఏంటనే ప్రశ్నకు ఒక ప్రముఖ మల్టీప్లెక్స్ మేనేజర్ సమాధానం ఇచ్చారు. ప్రేక్షకులు నిరాశచెందాల్సిన అవసరం లేదని, 3డీ షోలు క్యాన్సిల్ చేయడం లేదని.. ఆ 3డీ షోల స్థానంలో పుష్ప-2 2డీ వెర్షన్ షోస్ ప్రదర్శిస్తామని తెలిపారు. 3డీ టికెట్ రేట్లు ఎక్కువ ఛార్జ్ చేసి ఉంటారు కదా.. మరి ఆ డబ్బుల సంగతేంటని అడగ్గా.. 3డీ గ్లాసెస్ యూసేజ్ కారణంగా 3డీ వెర్షన్ టికెట్ల ధరలు ఎక్కువగా ఉంటాయని.. ఆ ఛార్జీలను వీక్షకులకు రిఫండ్ చేస్తామని చెప్పారు.